అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 04 మార్చి 2023 పేజీలు : 04

# మనిషిని మనిషిగా చూడలేని మూర్ఖులు జె.సి సోదరులు

- ప్రజాసంక్షేమయాత్రలో జె.సి సోదరులపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ప్రజాసంక్షేమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**పెద్దపప్పూరు, మార్చి 3 ప్రభాతవార్త**

మనిషిని మనిషిగా చూడలేని మూర్ఖులు జె.సి సోదరులంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. ఏదైనా పని కోసం ప్రజలు జె.సి ఇంటి వద్దకు వెళితే కనీసం కూర్చోమని చెప్పే అలవాటు వారికి లేదన్నారు. ఇప్పటికీ కొంతమంది వారి ఇళ్లవద్ద బానిసబతుకు బతుకుతున్నారని ఎద్దేవాచేశారు. పేదల భూములు లాక్కోవడం, దొంగవాహనాలు కొనుగోలు చేయ డం, ఇసుక దోచుకోవడం వంటివి వారికే చెందుతాయన్నారు. తాడిపత్రి నియోజ కవర్గంలో చాగల్లు, పెండేకల్లు రిజర్వాయర్లకు కూడా కమీషన్ల కోసం నిర్మిం చారే తప్పా వాటిలో నీరు నింపి రైతుల పొలాలకు అందించాలని ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. పెద్దపప్పూరు మండలంలో నాల్గవ రోజు ప్రజా సంక్షేమయాత్రలో భాగంగా మండలంలోని పెండేకల్లు, కుమ్మెత, సుంకేసుల పల్లి, కమ్మవారిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో సమస్యలు తెలుసు కుంటూ పాద యాత్ర చేపట్టారు. ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆయనకు స్వాగతం పలికారు. మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రసంగసభలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో పేదల ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వా నిదేనన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ అనేది గతంలో ఏరైతు చూడలేదని కేవలం వైసిపి ప్రభుత్వంలో పెద్దప పప్పూరు మండలానికి దాదాపు రెండు కోట్లకు పైగా క్రాప్ ఇన్సూరెన్స్ రైతులకు అందించామన్నారు. సంక్షేమ పథకాల కోసం పేదలు నాయకుల చట్టూ కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికి సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. పొర పాటున జె.సి సోదరులకు అధికారం అప్పగిస్తే రైతుల ఇళ్లకే కన్నాలు వేస్తారన్నారు. గ్రామాల్లో కక్షలు పెంచి ఫ్యాక్షన్ నిజాన్ని ప్రోత్సహించేందుకు జె.సి సోదరులు ప్రయత్నిస్తున్నారని కరపత్రాల రూపంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామాలు ప్రశాంతంగా వుండాలని, ఫ్యాక్షన్ జోలికి వెళితే ఎలాంటి ఇబ్బందులు పడతారో తనకు తెలుసని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జెడ్‌పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, రాంబాబు, సతీష్‌రెడ్డి, కుమ్మెత నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.



ప్రసంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

- పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి
- తొలిరోజు ఐదు స్టీల్ గడ్డర్లు అమర్చిన వైనం
- శనివారం కూడా కొనసాగనున్న ప్రక్రియ
- ఏప్రిల్ ఆఖరు లేదా మే తొలి వారంలో పనులు పూర్తి
- జూన్ నాటికి అండర్ పాస్ పనులు పూర్తయ్యే అవకాశం
- రైల్వే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన అనంత
- రికార్డు సమయంలో పనులు పూర్తి చేస్తున్నామని స్పష్టీకరణ

# ఆర్‌ఒబి వద్ద గడ్డర్ల లాంచింగ్ షురూ..!



క్రేన్ వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనంత



గడ్డర్లను ఏర్పాటు చేసిన దృశ్యం

**అనంతపురం, మార్చి 3 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం టవర్‌క్లాక్ సమీపంలోని రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఒబి) పనుల్లో కీలకమైన గడ్డర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. రైల్వే అధికారుల నుండి అనుమతులు రావడంతో శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల నుండి 3.30గంటల వరకు స్టీల్ గడ్డర్లను ఏర్పాటు చేశారు. తొలి రోజు ఐదు గడ్డర్లను అమర్చగా శనివారం కూడా మరో ఐదు గడ్డర్లను అమర్చనున్నారు. ఈ పనులను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పర్యవేక్షించారు. రైల్వే అధికారులు రమేష్, రవిబాబు, రమణయ్య, ఎన్‌హెచ్ అధికారులు గుప్తా, ధనలక్ష్మి, ఎస్‌ఆర్‌సి ప్రతినిధులు అవినాష్, హర్షతో మాట్లాడారు. ఐదు స్టీల్ గడ్డర్లను ఏర్పాటు చేసే వరకు అక్కడే వుండి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ అర్బన్ లింక్ వైడనింగ్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్‌ఒబి వద్ద కీలకమైన గడ్డర్ల లాంచింగ్ ప్రారంభమైందన్నారు. నగరంలో జాతీయ రహదారి విస్తరణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్నాయన్నారు. రైల్వే, ఎన్‌హెచ్ అధికారులు, నగర పాలక సంస్థ పాలకవర్గం, అధికార యంత్రాంగంతో పాటు ఎస్‌ఆర్‌సి ఏజెన్సీ ప్రతినిధుల కృషి వల్ల పనులు ఇంత త్వరగా జరుగుతున్నాయని తెలిపారు. ఎక్కడా లేని విధంగా 9.1 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారం నాటికి ఆర్‌ఒబి పనులు పూర్తవుతాయన్నారు. ఆ తరువాత బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతి ఇస్తామని తెలిపారు. జూన్ నాటికి అండర్ పాస్ పనులు కూడా పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్డర్ల లాంచింగ్ విషయంలో రైల్వే అధికారుల సహకారం ఎంతో ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. 55 ఏళ్ల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా బ్రిడ్జి నిర్మాణం జరిగిందని, కానీ ఇప్పుడు జనాభా పెరిగిపోయిందన్నారు. దాదాపు 5 లక్షల జనాభా అనంతపురంలో వుందని, కనెక్టివిటీ పెరగడంతో వాహన రాకపోకలు ఎక్కువగా సాగుతున్నాయని చెప్పారు. అందుకోసమే డబుల్ బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రిడ్జి పనులు పూర్తికాగానే రాకపోకలకు అనుమతి ఇస్తామని ప్రజల సహకారం కూడా వుండడంతోనే పనులు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తవుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే అనంత వెంట మేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత తదితరులు





# వైసిపి మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



వైసిపి మద్దతు అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, మార్చి 3, ప్రభాతవార్త :**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వైసిపి మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి, యంవి రామచంద్రారెడ్డిలను గెలిపించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రాడ్యుయేట్లను, ఉపాధ్యాయులను కోరారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని తంగేడుకుంట, గౌనిపల్లి, ఓడీచెరువు, మిట్టపల్లిప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలు, సచివాలయాల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యంవి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల కాల ంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు దూసు కుపోతం దన్నా రు. ప్రధానంగా విద్యావ్యవస్థలో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠ శాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి పాఠశా లలోనూ ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదుల వేశారన్నారు. బైజూస్ యాప్ అనుసంధానంతో ట్యాబులను అందించి వారిలో సృజనాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాడన్నారు. విశాఖ లో గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి 2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సిఎం జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నార న్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో నేషనల్ హైవే ముద్ద నూరు-హిందూ పురం, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, నాలుగ లైన్ల జా తీయ రహదారులకు టెండర్ల ప్రక్రి య పూర్తి చేసి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. మేనిఫేస్టోలో పొందుపరిచిన అన్ని పథ కాలను అమలు పరిచి పేదల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎమ్మె ల్యే వెంట కన్వీనర్లు కోళ్ల క్రిష్ణారెడ్డి, రాజునాయుడు, ఎంపిపి తుమ్మల పర్వీన భాను, జడ్పిటిసి దామో దర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ రామసుబ్బారెడ్డి, అగ్రి అడ్వజరీ బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, సర్పంచ్ వెంకట రమణప్ప, ఎంపిటిసి గంగులప్ప, నాయకులు లాయర్ రాజశేఖర్, తుమ్మల షామీర్‌బాష, ఆశ్వర్థరెడ్డి, జౌళి బాబా, మహేశ్వర్‌రెడ్డి, కేశప్ప, ప్రభాకర్ నాయుడు, రమేష్, బాబ్‌జాన్ వైఎస్సార్‌టిఎఫ్ నాయకులు జయం రాజేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ

## - హాజరైన ఎమ్మెల్యే వైవిఆర్



విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుత్తి, మార్చి 3 ప్రభాతవార్త**

యాదవ సంఘం ఆధ్వర్యంలో పట్టణ శివారులోని తాడిపత్రిరోడ్డులో దా దాపు 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుని మందిరంలో శుక్రవారం విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా వేదోక్తంగా జరిగిన శ్రీకృష్ణుని విగ్రహప్రతిష్ఠ, ధ్వజస్త ంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడుయాదవ్, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు గావించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అందరి సహకారంతో కృష్ణమందిరం నిర్మాణం కావడం అభినం దనీయమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి తమవంతు సహకారం అంది స్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఆల య కమిటీ అధ్యక్షులు ఓబ య్య, ఉపాధ్యక్షులు మురళి, కా ర్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు బలరాముడు, రామచంద్రుడు, రామకృష్ణ, హరియాదవ్, ఏకాంతయ్య, నరేష్ యాదవ్, రామచంద్ర, గురుప్రసాద్ యా దవ్, రవికుమార్, వెంకటశివుడు, కొత్తపేట రాము, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో మాజీమంత్రి పల్లె



పాదయాత్రలో నారాలోకేష్‌తో మాజీమంత్రి పల్లె

**పుట్టపర్తిటౌన్, మార్చి 03, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన పాద యాత్రలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని సంఘీ భావం తెలిపారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పుంగనూరు లోని కొత్తపేటలో లోకేస్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలు సుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, 33 రోజులకు చేరుకున్న పాదయాత్ర చారిత్రాత్మకమన్నారు. ప్రభుత్వ నియంత పాలనపై పోరాటంతో పాటు ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలిసే విధంగా పాద యాత్ర సాగుతోందన్నారు. 400 రోజుల పాటు 4 వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం సాహసోపేత నిర్ణయమన్నారు. ఆయన పాద యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావడానికి టిడిపి నాయ కులు సన్నద్ధం అవుతున్నారన్నారు. త్వరలోనే శ్రీసత్యసాయి జిల్లాలో పాద యాత్ర చేరుకుంటుందని, ఘనంగా స్వాగతం పలకడానికి జిల్లా పార్టీనా యకులు అందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.





కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం

ధ్వజారోహనం చేస్తున్న రుత్వికులు



## బాల్య వివాహాలతో అనర్థం...వైద్యాధికారి


కెజీబీవీ విద్యార్థినిలకు అవగాహన పరుస్తున్న వైద్యాధికారి శ్రవణ్‌కుమార్

డి.హిరేహాళ్ మార్చి 3 ప్రభాత వార్త : బాల్య వివాహాలతో జరిగే అనర్థాలాను విద్యార్థి నిలు విద్యార్థి దశ నుండే అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని డి.హిరేహాళ్ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలలికల పాఠశాలలో ఎస్.ఓ. కమలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం గురించి విద్యార్థినిలకు వివరించి విద్యపై దృష్టి సారించి ఉన్నత చదువులుకు ప్రాధాన్యతనిస్తూ జీవితంలో ఇతర బాలికలకు ఆదర్శంగా నిలువాలని ఆయన ఈ సందర్భ:గా సూచించారు. బాలికలు విద్యతో అన్ని రంగాలందు అభివృద్ధి సాదించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని ఈ విషయాన్ని బాలికలు దృష్టిలో ఉంచకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ (పిసిపిఎన్‌డిటి), దిశ, పోక్సో తదితర చట్టాల గురించి, పౌష్టికాహారం, ఆరోగ్యవిద్య, అనీమియాపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల కోసం పలు రకాల పథకాలు చేపడుతున్నాయని విద్యార్థినిలు వీటిని తెలుసుకుని విద్యాతో పాటు సాజంలో మహిళలపై జరుగుతున్న పలురకాలు దాడులను ఎలా ఎదురించాలన్న అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఈఓ రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్త శివ, ఎంఎల్‌హెచ్‌పీ సుకన్య, కెజీబీవీ ఎస్.ఎం.గిరిజ, ఆశా కార్యకర్త నాగవేణి పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై సూచనలు


ఎమ్మెల్సీ ఓటు వినియోగంపై సూచనలిస్తున్న ఎంఈఓ తిమ్మప్ప

డి.హిరేహాళ్ మార్చి 3 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకునే పద్దతిపై ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులకు ఎంఈఓ తిమ్మప్ప క్షణ్ణంగా అవగాహన పరచారు.


హజరైన సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు

శుక్రవారం డి.హిరేహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహశిల్దారు బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్ బాబు లతో కలసి ఆయన ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మండల పరిధిలో పట్టభద్ర, ఉపాధ్యాయ ఓటర్లకు బ్యాలెట్ పేపర్ వినియోగం, బ్యాలెట్ పేపర్ తిరస్కరణకు గురికాకుండ తీసుకోవాల్సిన జాత్రలు సూచించాలని తెలిపారు. టీవీలో ఓటు వినియోగంపై దృశ్యాలు చూపుతూ అగాహన పరుస్తూ ఎలాంటి తప్పిదాలు జరుక్కుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటు బలరాంరావు, మండల పరిధిలోని ఆయా పాఠశాలల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంయల్‌సి ఎన్నికల నియమావళిపై సమీక్షా సమావేశం


అధికారులకు వివరిస్తున్న ఎంఆర్‌ఓ బాలకిషన్

బ్రహ్మానముద్రం మార్చి 03 ప్రభాతవార్త, : ఈ నెల 13 తేదీన జరిగే ఎంయల్‌సి ఎన్నికల నియంవావళిప్పై మండల,సచివాలయ ఉద్యోగులతో ఎంపిడీఓ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ బాలకిషన్ అవగాహన సమావేశం నిర్వహించారు. బూత్‌లలో పాటించాల్సిన పద్దతులు ఓటరుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటుహక్కును వినియోగించుకోనేలా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకట్‌నాయుడు,మండల అధికారులు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

### -టిడిపి నాయకుల విస్తృత ప్రచారం


ప్రచారాన్ని నిర్వహిస్తున్న తేదేపా నాయకులు

**లేపాక్షి, మార్చి 3 ప్రభాతవార్త :** టిడిపి బలపరిచిన పశ్చిమరాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో నాయనపల్లి, కల్లూరు పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో టిడిపి నాయకులు ఓటర్లకు కరపత్రాలు అందచేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యలతో పాటు ఇతర సమస్యల కోసం పోరాడే శక్తి సామర్థ్యాలు వున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామాంజనమ్మ, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ కిష్టప్ప, రైతు సంఘం అధ్యక్షులు సదాశివారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వీరశేఖర్, లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచులు మాలక్క, నరసింహామూర్తి, నరసింహప్ప, నాయకులు అన్నప్ప, చెన్నప్ప, లక్ష్మినారాయణరెడ్డి, మగ్గం మూర్తి, మహేష్, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, టిఎన్ఎస్‌ఎఫ్ నాయకులు అభి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జెడ్పిటిసి


పనులను పరిశీలిస్తున్న జెట్పీసి

అమరాపురం, మార్చి 3 ప్రభాతవార్త : మండలంలోని ఉదుగూరు గ్రామంలో జరుగు తున్న జాతీయ ఉపాధి హామీ పనులను శుక్రవారం జెడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి వెళ్లి పరిశీలించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలను పనులకు హాజరైన వారి వివరాలను తెలుసుకున్నారు. అలాగే రోజువారి కూలీ డబ్బు లు ఎంత వస్తున్నాయని. శ్రమ కార్డులు ఎంత మందికి ఉన్నాయని.. వాటి ఉపయోగాల గురించి కూలీలకు జెడ్పిటిసి వివరించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలు తమ పిల్లలను బాగా చదువించాలని మద్యానికి బానిస కాకుండా ఆర్థికంగా ఎదగి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని కూలీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఉపాధి హామీ సిబ్బంది దేవరాజ్, మేట్ సురేష్ ,మహంతేష్, రామచంద్రప్ప, ఉపాధి కూలీలు మహాలింగప్ప, జయమ్మ, కరియమ్మ, నాగేంద్ర తదితర ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపిపి


ఓటును అరభ్యర్థిస్లున్న ఎంపిపి వెంగళ్‌రెడ్డి

బత్తలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : ఈ నెల 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలలో వైకాపా మద్దతుధారులు పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున ఎంపిపి వెంగళ్‌రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని సంజీవపురం, ముష్టూరు, మాల్యవంత, దంపెట్ల, పోట్లమర్రి సచివాలయాల పరిధిలోని గామాలలో వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఓటర్లను, అధికారులను, ఉపాధ్యాయులను కలసి తమ పార్టీ మద్దతుధారులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆయన వెంట వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కమతం ఈశ్వరయ్య, సచివాలయాల కన్వీనర్ జయరామిరెడ్డి, సంజీవు, బండి వీరనారప్ప, ఎం.చెర్లోపల్లి ప్రతాప్‌రెడ్డి, మాల్యవంతం వెంకటేష్, పురుషోత్తం రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 75శాతం సబ్సీడీపై పశుగ్రాస విత్తనాలు


ఆవుకు గాలికుంటు వ్యాధి టీకా వేస్తున్న పశువైద్యాధికారి

బత్తలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : మండలంలోని పాడి రైతులకు 75శాతం సబ్సీడీపై పశుగ్రాస విత్తనాలను ప్రభుత్వం అందిస్తోందని పశువైద్యాధికారి గురునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పశుగ్రాస కొరత ఏర్పడకుండా ప్రభుత్వం గడ్డి విత్తనాలను 75శాతం సబ్సీడీపై అందిస్తోందన్నారు. పశుగ్రాస విత్తనాలు కావాల్సిన రైతులు సబ్సీడీ పోనూ ఐదు కేజీల ప్యాకెట్‌కు రూ 115లు చెల్లించి విత్తనాలను బత్తలపల్లి పశువైద్యశాలలో పొందవచ్చునన్నారు. బోరుబావులు వున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, 221 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు: గాలికుంటు వ్యాధి సోకకుండా మండలంలోని పశువులకు టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి గురునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కాటమకుంటలో 145 పశువులకు, ముష్టూరులో 76పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.

## బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలి


బాల్య వివాహాలపై వివరిస్తున్న వైద్యాధికారిణి

బత్తలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : మానశికంగా, శారీరకంగా బాలికలకు అనర్థాలను తెచ్చిపెట్టే బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ ముందుకు రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నిఖిత అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా బాలికలకు 18, బాలురకు 21 సంవత్సరాలు వచ్చేవరకు వివాహాలు చేయకూడదన్నారు. మేనరికం వివాహాల వలన జరిగే నష్టాలను విశదీకరించారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. లింగవివక్షత, దిశా చట్టం ఫోక్సో చట్టంపై వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సెల్‌ఫోన్ వాడకం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రంలో సిహెచ్‌ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు నారమ్మ, హెచ్ ఎం పద్మ, ఎంఎల్‌హెచ్‌పి సోని, ఏఎన్ఎం కవిత, ఆశాలు మాధవి, పర్వీన్, ఆసియా, రాములమ్మలు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి తరుపున ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

అమరాపురం, మార్చి 3 ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి తరుపున వైసీపీ నాయకులు మండల పరిధిలోని ఆగ్రహారం, వసల తదితర గ్రామాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ ఉద్యోగులను, సచివాలయ సిబ్బందిని కలిసి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని వైసీపీ నేతలు రవిశేఖర్‌రెడ్డి, వైసీ గోవర్ధన్‌రెడ్డి, అమరాపురం సర్పంచ్ వాగేష్, హరే సముద్రం అశ్వర్థనారాయణ తదిరులు ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడమే వైకాపా ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. అంతే కాకుండా యువతకు ఉద్యోగ ఆవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఎంపిటిసి లక్ష్మీదేవి, నాగరాజు, కరీయన్న, ఫణియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు


మాట్లాడుతున్న వైద్యులు సోమశేఖర్‌రెడ్డి

రొద్దం, మార్చి 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించిన అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సోమశేఖర్ వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నెల 1వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల విశిష్టత మహిళల పట్ల గౌరవం, నమ్మకం, సమానత్వం, క్షమాపణ, స్థిరత్వం అలాగే దిశా చట్టంపై అవగాహన, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను మహిళల్లో చైతన్యం.. ప్రజలకు అవగాహన కల్పించడానికి బేటి బచావో, బేటి పడావో అనే నినాదాలతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పలు చట్టాలపై విద్యార్థులకు తెలియజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ బి. శ్రీనివాసులు, పిహెచ్‌ఎన్ లక్ష్మీనరసమ్మ, సూపర్‌వైజర్ సిబ్బంది సచివాలయ ఏఎన్ఎం శాకమ్మ, మగ ఆరోగ్య సహాయకులు పరుశురాముడు, శ్రీనివాసులు, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారం

అమరాపురం, మార్చి 3 ప్రభాతవార్త

మండలంలోని సచివాలయాలు, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం శనివారం బసవన్నపల్లి గ్రామం నుంచి మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించనున్నట్లు ఎస్సీ సెల్ నియోకవర్గ అధ్యక్షులు ఆర్ జయకుమార్, మండల కన్వీనర్ గణేష్‌లు తెలిపారు. కావునా టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రచారం లో పాల్గొన్నాలని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక ్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం నందు సీనియర్ నాయకులు గొల్లమారెన్న పల్లి రామచంద్ర, టిఎన్ఎస్‌ఎఫ్ పార్లమెంటు కార్యదర్శి నవీన్, పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు తదితరులు పాల్గొన్నారు.

## లారీ - ద్విచక్రవాహనం ఢీ

### - వాహన చోధకుడికి గాయాలు- రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అధికారుల చొరవ అవశ్యం....


ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న యు.వీరేష్‌కుమార్.

గుంతకల్లు, మార్చి 03 ప్రభాతవార్త

వాహనాల రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో అతి వేగం ప్రమాదకరమని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేస్తున్నా, పలు వాహనాల ఛోధకులు మాత్రం రోడ్డు భధ్రతల నిభంధనల ఆచరణ పట్ల భేఖాతరుగా వ్యవహరిస్తూ పలు రోడ్డు ప్రమాదాలకు తావిస్తున్న తీరు భాధాకరం. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అధికార యంత్రాంగం చొరవ అవశ్యమన్న సత్యాన్ని గుర్తించాల్సి ఉంది. రోడ్డు భధ్రతల ప్రయాణాల ప్రమాదాల నివారణ చర్యలలో అధికార యంత్రాంగం పట్ల ఆయా వాహనాల ఛోధకుల తీరులో ఎలాంటి భయాంధోళనలు కరువయ్యాయనడానికి తార్కాణంగా ఆర్‌టిఓ కార్యాలయంకు కూతవేటు దూరంలో ( హనుమాన్ సర్కిల్ ప్రాంతంలోని పెట్రోల్ బంకు ఎదురుగా ) శుక్రవారం మధ్యాహ్నం ఓ లారీ అతివేగంగా ప్రయాణిస్తూ ఓ ద్విచక్రవాహనంను ఢీ కున్న సంఘటనలో సదరు వాహన ఛోధకుడు తీవ్రంగా గాయపడి 108 వాహనం ద్వారా గుంతకల్లు ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న సంఘటన చోటుచేసుకుంది. సదరు రోడ్డు ప్రమాద సంఘటనకు సంబందించి క్షతగాత్రుడు 28యేళ్ల సాఫ్ట్‌వేర్ యువకుడు యు.వీరేష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... తాను గత కొంత కాలం క్రితం బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగ విదుల నుండి అనివార్య కారణంతో ఇటీవల కుటుంబ ఆర్థిక భాధ్యతల పరంగా ప్రస్తుతం పట్టణంలో సుజుకి షోరూమ్‌లో చిరుద్యోగం చేస్తూ కుటుంబ భాధ్యతల ఆదరణగా తన తండ్రికి చేదోడుగా ఉన్నానన్నారు. సదరు ఉద్యోగం భాధ్యతల అనంతరం మధ్యాహ్నం భోజన విరామంతో భాగ్యనగర్ ప్రాంతంలోని నివాసంకు తన ద్విచక్రవాహనంలో బయలు దేరానన్నాడు. ఈక్రమంలో హనుమాన్ సర్కిల్ ప్రాంతం మలుపు వద్ద ఉన్న ఓ పెట్రోల్ బంకు ఎదురుగా ప్రయాణంలో చేరుకోగా వెనుక నుండి ఎపి 02 టిఇ 4786 నెంబర్ గల లారీ అతి వేగంగా ప్రయాణిస్తూ తన వాహనంను ఢీ కొందన్నారు. దీంతో తాను కిందపడి తీవ్రంగా గాయపడిన వైనంలో స్థానికులు 108కు సమాచారం అందించి సదరు వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడం జరిగిందన్నారు. సదరు ప్రమాద సంఘటనతో లారీ డ్రైవర్ మంజు తన లారీ యజమానికి సమాచారం అందించి ఆసుపత్రికి చేరుకోవడం, క్షతగాత్రుడి కుటుంబ సభ్యులతో సమీక్షించి ప్రమాద సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూ జరిగిన తప్పిదంను క్షమించాలంటూ కోరుతూ ఆసుపత్రి వైద్యసేవల ఖరు ్చల నిమిత్తం రూ.20వేలు నగదు ఇచ్చుటకు అంగీకారంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వాహనాల ఛోధకులకు ఇలాంటి రోడ్డు ప్రమాద సంఘటనల నివారణ పట్ల ప్రాణాపాయ ప్రయాణ ప్రమాదాల నివారణకు, రోడ్డు భధ్రతల ప్రమాదాల నివారణ చర్యల పటిష్టతకు అధికారులుగా ఆర్‌టిఓ, పోలీస్ యాంత్రాంగం అప్రమత్తత అనివార్యం. కాగా రోడ్డు భధ్రత నిభంధనల అతిక్రమణలో ప్రధానంగా యువతకు మార్గదర్శకంగా ప్రమాదాలతో ఆయా కుటుంబంలో జరుగు అనర్థాల దుష్పలితాల వివరాలపై చట్టంలోని కఠిన చర్యల పట్ల మరింత మెరుగ్గా చైతన్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికంగా పలువురు డిమాండ్ చేస్తుండటం గమనార్హం.

## గుంతకల్లు ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు షోకాజ్ నోటీసులు

### - ( స్థానిక రెవెన్యూ అధికార బృందంపై నోరు జారిన తీరు... కర్నాటక రాష్ట్రం నుండి డిపోకు అక్రమంగా ఇంధనం సరఫరా... ఆయిల్ ట్యాంకర్ సీజ్ వైనం... ) - నేడు వ్యక్తిగత హాజరుకు జిల్లా జె.సి. కార్యాలయం నుండి నోటీసులు జారీ..?

గుంతకల్లు, మార్చి 03 ప్రభాతవార్త

గుంతకల్లు ఆర్‌టిసి డిపో మేనేజర్ బి.నారాయణస్వామి, డిపో క్లర్క్ బి.బసవరాజ్‌లకు జిల్లా అధికార యంత్రాంగం కార్యాలయం నుండి గురువారం సాయంత్రం షోకాజ్ నోటీసులు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల ( గత 11-02-2023న ) గుంతకల్లు ఆర్టీసి డిపోకు కర్నాటక రాష్ట్రం నుండి అక్రమంగా ( డీజల్ ) ఇంధనం చేరుతున్నట్లు పక్కా సమాచారంతో స్థానిక రెవెన్యూ కార్యాలయం అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈక్రమంలో రెవెన్యూ కార్యాలయం అధికారులుగా డిప్యూటీ తహశీల్దార్ ఆదినారాయణ, సిఎస్‌డిటి సుబ్బలక్ష్మిలతో పాటు సిబ్బంది ఓ బృందంగా నాడు ఆర్‌టిసి డిపోలో జరిపిన దాడుల నేపథ్య ంలో వారి పట్ల విచక్షణ కోల్పోతూ అధికార దర్పంగా డిపో మేనేజర్, అతని సహచరుడు డిపో క్లర్క్‌తో పాటు పలువురు డిపో కార్యాలయ ఉద్యోగులు, కార్మికులుతో సహా ఇష్టారాజ్యంగా దురుసు ప్రవర్తన తీరులో " మా డిపోలో తనిఖీలు నిర్వహించడానికి మీరెవరు అంటూ " గద్దింపుగా వారిస్తూ వారి దాడులను అడ్డుకున్న వైనం చోటుచేసుకుంది. దీంతో విషయం తెలుసుకున్న గుంతకల్లు రెవెన్యూ అధికారి తహశీల్దార్ బి.రాము తక్షణం స్పందించి సంఘటన స్థలంకు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. కాగా తమ సిబ్బంది పట్ల ఆర్టీసి డిపో అధికార సిబ్బంది దురుసు ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైనంలో ఓ భాధ్యతాయుత ఉన్నతస్థాయి మండల (మెజిస్ట్రేట్) తహశీల్దార్‌గా విధులను నిర్వహిస్తున్న తమ రెవెన్యూ అధికార యంత్రాంగం అధికారం పట్ల ఆర్టీసి యాజమాన్యం దురుసు ప్రవర్తన తీరు తగదని వారిని నాడు తీవ్రంగా హెచ్చరించిన వైనం ఉంది. సదరు దాడిలో ఇంధనంతో పాటు ట్యాంకర్ వాహనం రికార్డుల వివరాల సేకరణతో అలక్ష్యం తీరులో నిర్లక్ష్యంగా అక్రమాలకు బాసటగా ఉన్న డిపో అధికారుల తీరులో కర్నాటక రాష్ట్రం నుండి డిపోకు చేరుకున్న ఇంధనం పర్మిట్ లేమితో అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి చట్టపరమైన చర్యల వైనంపై నాడు వారితో వాదనలు చోటుచేసుకున్నాయి. అధికార దుర్వినియోగం తీరులో ఆర్‌టిసి డిపో కార్యాలయం అధికారుల ప్రవర్తన తీరుపై, ఈక్రమంలోనే డిపోలో అక్రమంగా కర్నాటక రాష్ట్రం నుండి తరలిస్తున్న ఇంధనం గల వాహనంను సీజ్ చేసి జిల్లా ఉన్నత అధికారుల యాంత్రాంగం కార్యాలయంకు నివేదికలను పంపిన వైనం ఉంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం స్పందించి నాటి సంఘటనపై గుంతకల్లు ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో పాటు డిపో క్లర్క్‌కు శనివారం జిల్లా కార్యాలయంకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఇరువురుకి షోకాజు నోటీసులను పంపిణీ చేసినట్లు స్థానికంగా గుసగుసలు వినిపస్తుండట ం కొసమెరుపు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి


మృతి చెందిన యువకుడు

గుత్తి, మార్చి 3 ప్రభాతవార్త : గుత్తి మున్సిపాలిటీ ఆర్ఎస్‌కు చెందిన మంజునాథ్ (25) అనే యువకుడు శుక్రవారం సాయంత్రం అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. గురువారం సాయంత్రం ఇంటి నుండి వెళ్లిన అతను తిరిగి రాలేదు. అతనికి మద్యపాన వ్యసనం వుండేది. జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక అతని మృతదేహం లభ్యమైంది. అతను ఎలా మృతి చెందాడన్నది తెలియరాలేదు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నిబంధనల మేరకే సమాచారాన్ని కోరాం

**గుత్తి, మార్చి 3 ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సమాచారహక్కు చట్టం 2005 హక్కు మేరకు చట్టప్రకారమే సమాచారాన్ని కోరామని రిటైర్డ్ ఉద్యోగి సిటిజన్ రైట్స్ ప్రొటక్షన్ కమిటీ నాయకులు రమేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతిని అరికట్టేందుకు ప్రజా సంక్షేమం కోసమే నిబంధనల మేరకు సమాచారం అడిగామన్నారు. ఏ ఉద్యోగిని మానసికంగా వేధించలేదన్నారు. సమాచారంకై దరఖాస్తు చేసుకున్న వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయరాదన్న నిబంధనలను ఆయన గుర్తు చేశారు.

## శ్రీనెట్టికంటుని సన్నిధిలో శాస్త్రోక్తంగా తిరుమంజన స్నపనం (మహాభిషేకం) పూజలు


శాస్త్రోక్తంగా శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సహిత ఆంజనేయ స్వాముల వార్లకు విశేషపూజలతో మహామంగళహారతిని నిర్వహిస్తున్న దృశ్యం.

గుంతకల్లు, మార్చి 03 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీస్వామివారి ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రమూర్తి వారి తిరు(జన్మ)నక్షత్రమైన పునర్వసు నక్షత్రమాస మహోత్సవంను పురస్కరించుకుని శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్ల ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (మహాభిషేకం) కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయపరిధిలోని యాగశాలలో దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు,అర్చకబృందంల సంయుక్తంగా శ్రీస్వాములవారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా వైదిక పద్దతిన తిరుమంజన స్నపనము (పంచామృత,విశేష పూజాద్రవ్యములతో మహాభిషేకం)ను నిర్వహించి విశేషంగా గంధం,తులసి,పుష్పమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు శ్రీవారి ప్రసాదంగా భక్తులకు తీర్థప్రసాదములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన భూనీళ సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**చిలమత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన శ్రీకనుమ భూనీళ సమేత లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, స్వస్తిపుణ్యాహం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, కలశస్థాపన, దీక్షాహోమం, ధ్వజారోహణం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## డ్రైనేజి ఏర్పాటు చేసి తారురోడ్డు వేయండి

### -పనులను అడ్డుకున్న టిడిపి నాయకులు


పనులను అడ్డుకున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త : చిలమత్తూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు ఏర్పాటు చేసిన తరువాతే తారురోడ్డు వేయాలని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం చిలమత్తూరు చెరువు కట్ట కింద వేస్తున్న తారురోడ్డు పనులను అడ్డుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్న టిడిపి నాయకులతో మాట్లాడారు. డ్రైనేజి ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై సానుకూలంగా స్పందిస్తూ ప్రమాదాలు జరిగే అవకాశాలపై రోడ్డు గుత్తేదారుల దృష్టికి తీసుకెళ్లడంతో టిడిపి నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నందీష్, చంద్ర, రాము, రఫిక్, శీన, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యావంతుడైన భూమిరెడ్డికి ఓటేయండి


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి రాష్ట్ర పరిశీలకులు శ్రీధర్, నాయకులు

చిలమత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త : పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి టిడిపి మద్దతు దారునిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని టిడిపి పార్టీ రాష్ట్ర పరిశీలకులు శ్రీధర్ కోరారు. శుక్రవారం చిలమత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టేకులోడు ఎపిఆర్ గురుకుల విద్యాలయం, కోడూరులోని గార్మెంట్స్ పరిశ్రమ, తదితర చోట్ల ప్రచారాన్ని నిర్వహిస్తూ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు రంగారెడ్డి, నాయకులు నందీష్, బాలాజీ, అంజినప్ప, బేకరి గంగాధర్, రాము, శ్రీదేవి, పాల్గొన్నారు.

## 9 గంటల విద్యుత్ అందించాలి


ట్రాన్స్‌కో సిబ్బందికి వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

కనగానపల్లి, మార్చి 3 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా 9 గంటల విద్యుత్ ఇనస్తున్నప్పటికి ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంతో 7 గంటల విద్యుత్ నరఫరా చేస్తున్నారని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బెల్లం మహదేవ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం రైతులతో కలిసి విద్యుత్ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు బాగా కురవడంతో భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు పుష్కలంగా వుండడంతో రైతులు విస్తారంగా పంటలు వేశారని, 7 గంటల విద్యుత్ సరిపోకపోవడంతో పంటలు అక్కడక్కడ ఎండిపోతున్నాయన్నారు. అలాగే కొండపల్లి, తూంచెర్ల జూనియర్ లైన్‌మెన్ రైతులకు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బాలరాజు, రైతు సంఘం నాయకులు నాగరాజు, గోవిందు, రైతులు రాజు, ముత్యాలు, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి


ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైసిపి నాయకులు

కనగానపల్లి, మార్చి 3 ప్రభాతవార్త

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెరెడ్డి పట్టభద్రులను అభ్యర్థించారు. మండల కేంద్రంలోని సచివాలయం, ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలు, అలాగే గ్రామంలోని పట్టభద్రుల ఓటర్లను ఆయన కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కృష్ణారెడ్డి, స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు తలారి నవీన్, అశోక్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, GORANTLA DEVENDRAN VASAVAMBA (Old Name)W/o KATTA LAKSHMI NARAYANA GUPTA RAJESH, D.No: 15-4-32, Seenappa Lane, HINDUPUR, Sri Sathya Sai District. Changing my name from GORANTLA DEVENDRAN VASAVAMBA (Old Name) to **KATTA VASAVI RAJ** (New Name). Hence forth I am being called as **KATTA VASAVI RAJ** for all purposes.

(TH_ATP)

